
మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
మంగళవారం , సెప్టెంబర్, 01, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM

## పోలవరం నుంచి ఉత్తరాంధ్రకు
# గోదావరి జలాలు



**అమరావతి, సెప్టెంబర్ 1:** పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ నుంచి (మంగళవారం) ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల కానున్నాయి. పోలవరం ఎడమ కాల్వ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేయనున్నారు. పాయకరావుపేట పేట వద్ద రెగ్యులేటర్ ఆన్ చేసి గోదావరి జలాలకు జల హారతి ఇచ్చి స్వాగతం పలకనున్నారు. నాలుగు జిల్లాల్లోని వివిధ ఆయకట్టు పరిధిలో మొత్తంగా 2,87,320 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణానికి ఇప్పటి వరకు మొత్తంగా రూ.4,192 కోట్లు ఖర్చు చేశారు. ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద నదులను దాటుకుంటూ ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలు ప్రవహించనున్నాయి. తూర్పు కనుమల్ని తొలిచి, క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాలను అధిగమిస్తూ పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణ పనులను జరిగాయి. పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో భాగంగా వివిధ నదీ ప్రవాహాల వద్ద సైఫన్లు.. అక్విడెక్టుల నిర్మాణం జరిగింది. కొన్ని చోట్ల నదీ ప్రవాహానికి ఎగువన.. ఇంకొన్ని చోట్ల ప్రవాహానికి దిగువ నుంచి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌ను నిర్మించారు.

## నల్గొండ ఘటనపై
# రగులుతున్న రాజకీయం
### టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

**నల్గొండ జిల్లా:** బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై నిన్న జరిగిన దాడితో తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరాయి. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈరోజు నల్గొండ బయల్దేరిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు తార్నాకలోని ఆయన నివాసం వద్ద అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల ఆంక్షలను ధిక్కరించి ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనంలోకి తరలించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తూ... ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. బాధితులను పరామర్శించడానికి వెళుతుంటే అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1000 రోజుల పాలనలో



ప్రజలను తీవ్రంగా దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి అతి సమీపంలో ఉందని జోస్యం చెప్పారు. ఈ ఘటనతో అటు నల్గొండలోనూ, ఇటు రాజధాని హైదరాబాద్‌లోనూ ఇరు పార్టీల మధ్య ప్రతిఘటనలు తీవ్రరూపం దాల్చాయి. నల్గొండలోని వర్షిత్ రెడ్డి ఇల్లు, కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా బీజేపీ కౌంటర్ ఎటాక్‌కు దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించేందుకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు తీవ్రంగా శ్రమించి అడ్డుకున్నారు. నిరసనలు, అరెస్టులతో రెండు పార్టీల మధ్య ఘర్షణ పూరిత వాతావరణం కొనసాగుతోంది.

## హైదరాబాద్‌లో 24 గంటలూ బస్సులు..
# నేటి నుంచి 6 రూట్లలో నైట్ సర్వీసులు

- ఐటీ, ఇతర రాత్రి షిఫ్ట్ ఉద్యోగుల సౌకర్యార్థం నిర్ణయం
- రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు బస్సులు
- డిమాండ్‌ను బట్టి మరిన్ని రూట్లలో విస్తరణకు ఆర్టీసీ ప్రణాళిక




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) శుభవార్త చెప్పింది. రాత్రి వేళల్లో ప్రయాణించే వారి ఇబ్బందులను తొలగించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం (సెప్టెంబర్ 1) నుంచి ఆరు ప్రధాన మార్గాల్లో రాత్రిపూట బస్సు సర్వీసులను పునఃప్రారంభించింది. రాత్రి 10 లేదా 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఈ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.శ్రీధర్ ఈ వివరాలను వెల్లడించారు. ఐటీ కారిడార్‌తో పాటు రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను కలుపుతూ మొత్తం 15 బస్సులతో ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రయాణికుల నుంచి వచ్చే స్పందన, డిమాండ్‌ను బట్టి బస్సుల సంఖ్యను పెంచుతామని ఆయన వివరించారు. గతంలో 'నైట్ రైడర్స్' పేరుతో ఆర్టీసీ ఇలాంటి సర్వీసులను నడిపినప్పటికీ, ఆక్యుపెన్సీ తక్కువగా ఉండటంతో వాటిని నిలిపివేసింది. అయితే, ప్రస్తుతం నగరంలో రాత్రి షిఫ్టుల్లో పనిచేసే ఉద్యోగులు, ముఖ్యంగా ఐటీ, హాస్పిటాలిటీ రంగాల సిబ్బంది, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సర్వీసులను మళ్లీ ప్రారంభించారు. 218: అఫ్జల్‌గంజ్/ సీబీఎస్ నుంచి పటాన్‌చెరు (కోఠి, కేపీహెచ్‌బీ, మియాపూర్ మీదుగా)

219: సికింద్రాబాద్ నుంచి పటాన్‌చెరు (ప్యారడైజ్, కూకట్‌పల్లి, హైటెక్ సిటీ మీదుగా)

290ఖ: హయత్‌నగర్ నుంచి సికింద్రాబాద్ (ఎల్‌బీ నగర్, నాగోల్, తార్నాక మీదుగా)

195ఔ: బాచుపల్లి నుంచి వేవ్‌రాక్ (ఐటీ క్యాంపస్‌ల మీదుగా)

10ఎ: కొండాపూర్ నుంచి సికింద్రాబాద్

## మిర్యాలగూడలో బీఆర్ఎస్ రైతు ర్యాలీకి పోలీసుల
# నో పర్మిషన్



**నల్లగొండ జిల్లా :** మిర్యాలగూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రైతు ర్యాలీ, బహిరంగ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలను కారణంగా చూపుతూ కేటీఆర్ ర్యాలీ, మీటింగ్‌కు అనుమతి ఇవ్వలేమని తిరస్కరించారు. సెప్టెంబర్ 3న మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి రాజీవ్ చౌక్ వరకు రైతు ర్యాలీ నిర్వహించడంతో పాటు రాజీవ్ చౌక్‌లో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ర్యాలీకి అనుమతి కోరుతూ బీఆర్ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. వ్యవసాయ రంగం, సాగునీరు, విద్యుత్, యూరియా కొరత, రైతు భరోసా తదితర రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దరఖాస్తులో పేర్కొన్నారు. దీనిపై మిర్యాలగూడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అనుమతి నిరాకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు.

# ఇదెక్కడి విడ్డూరం 'సర్'
### గత ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే - ఇప్పుడు తొలగించినవే ఎక్కువ!

**హైదరాబాద్ :** రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రూపొందించిన ఓటర్ల తొలగింపు జాబితాలోని గణాంకాలను నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. హైదరాబాద్ మహానగర పరిధిలో ప్రధానంగా మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో తొలగింపునకు గుర్తించిన (అనర్హులుగా భావించిన) వ్యక్తుల సంఖ్య 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వాస్తవంగా నమోదైన ఓట్ల సంఖ్య కంటే ఎక్కువగా ఉంది. గ్రేటర్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో చివరి అసెంబ్లీ ఎన్నికల సమయంలో 21,72,111 ఓట్లు పోల్ కాగా, ముసాయిదా తొలగింపు జాబితాలో 19,41,444 మంది వ్యక్తుల పేర్లను చేర్చారు. మలక్‌పేటలో ఇదీ పరిస్థితి : 2026 జూన్? నాటికి మలక్?పేటలో మొత్తం 3,30,191 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,31,354 ఓట్లు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 1,35,807 ఓట్లు నమోదైనప్పటికీ ఎన్నికల సంఘం ఇప్పుడు ఈ నియోజకవర్గానికి సంబంధించి ఏకంగా 1,47,799 పేర్లను తొలగింపు జాబితాలో చేర్చింది. అంటే సుమారు 44.76 శాతం మంది ఓటర్ల పేర్లు ఈ



కేటగిరీలోకి చేరాయి. యాకుత్?పురాలో గమనిస్తే : 3,74,948 మంది నమోదిత ఓటర్లు ఉన్న యాకుత్‌పురా నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 1,39,990 ఓట్లు, పార్లమెంట్ శాసన నియోజకవర్గ ఎన్నికల్లో 1,56,341 ఓట్లు పోలైనప్పటికీ 1,54,982 మంది ఓటర్ల పేర్లను తొలగింపు జాబితాలో చేర్చారు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ప్రతి పది మంది ఓటర్లలో నలుగురి కంటే ఎక్కువ మంది పేర్లు తొలగింపు జాబితాలో ఉండటం గమనార్హం.

## మంత్రివర్గం నుంచి కొండా సురేఖ తొలగింపు
# ప్రచారానికి బలం

- కేసముద్రంలో ప్రభుత్వ కార్యక్రమంలో సురేఖ ఫొటో, పేరు తొలగింపు
- ఫ్లెక్సీలో ప్రతిపక్ష నేతల ఫొటోలు.. సొంత మంత్రికి దక్కని చోటు
- కార్యక్రమానికి మంత్రి సురేఖ హాజరు కాకపోవడంపై చర్చ
- రాజకీయ వర్గాల్లో తీవ్రంగా మారిన ఊహాగానాలు

రాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు జరగనున్నాయని, మంత్రి కొండా సురేఖను పదవి నుంచి తప్పిస్తారని వస్తున్న ఊహాగానాలకు బలం చేకూర్చేలా ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. సొంత ఉమ్మడి జిల్లా పరిధిలోనే జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో ఆమె ఫొటో, పేరు లేకపోవడం రాజకీయంగా కలకలం రేపింది.



ఈ ఘటన కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే, మునిసిపాలిటీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. అయితే ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ఫొటోలు ఉన్నాయి. ఆశ్చర్యకరంగా, బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఫొటోలను కూడా ముద్రించారు. కానీ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ ఫొటోకు మాత్రం చోటు కల్పించలేదు. అంతేకాకుండా, శంకుస్థాపన శిలాఫలకంపై కూడా ఆమె పేరును చేర్చకపోవడం గమనార్హం.

## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన
# హైడ్రా కమిషనర్ రంగనాథ్
### రంగనాథ్‌ను తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి తీర్పు

**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు వెళ్లారు. రంగనాథ్‌ను తప్పించి మరో అధికారిని నియమించాలని గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఆయన సవాల్ చేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి మండలం, లోతుకుంట గ్రామంలోని సర్వే నం. 1, 2లోని 40 ఎకరాల భూమిలో గత నెల 17వ తేదీన హైడ్రా కూల్చివేతలు చేపట్టడాన్ని శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ విచారణ చేపట్టారు. హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి రంగనాథ్‌ను తప్పించి.. ఆ స్థానంలో మరొకరిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. న్యాయస్థానం ఆదేశాలను విచ్చలవిడిగా ధిక్కరించడంతో పాటు, పదేపదే ఉల్లంఘించే అధికారి రూల్ ఆఫ్ లాను ప్రమాదంలో నెట్టివేసే ప్రమాదం ఉందని



ఆయన పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి ఆ పదవిలో కొనసాగరాదని వ్యాఖ్యానించారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**- లక్ష పది వేల నష్టం... బోరున విలపిస్తున్న రైతు..**



**మద్దూరు సెప్టెంబర్ 1, ప్రజా వాణి,**
మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన రైతు కుక్కల రవి మంగళ వారం ఉదయం విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు బోరున విలపిస్తు అప్పులు లక్ష పది వేల రూపాయలు పెట్టీ కొనుగోలు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో తాడు తెంపుకుని వెళ్లి అతి తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వైర్ కాలికి చుట్టుకొని విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు తెలిపారు. పేద రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలిగ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనకచంద్రంపశు పోషణపై ఆధార పడి జీవిస్తున్న రైతు కుక్కల రవి పాడి గేదె మృతి చెందడంతో కుటుంబం రోడ్డున పడిందని కుటుంబాన్నీ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# కేసీఆర్‌ను తిట్టడం కాదు.. హామీలు అమలు చేయండి!”

- వెయ్యి రోజుల పాలనకు ప్రజలే తీర్పు.. రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజం
- మెదక్ మాజీ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్పద్మాదేవేందర్‌రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 1 మన ప్రజావాణి**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలని మాట్లాడారు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఇప్పటివరకు ప్రజలకు ఏం చేశారో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉం దన్నారు. “మైకు దొరికిన ప్రతిసారీ కేసీఆర్‌ను విమర్శించడం కాదు.. మీ వెయ్యి రోజుల పాలనే మీ పనితీరుకు సమాధానం” అంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆమె తీవ్ర విమర్శలు చేశారు.



వెయ్యి రోజుల పాలనే సమాధానం!కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని పద్మాదేవేందర్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు జరిగిందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. “నంది ఎవరో.. పంది ఎవరో మీ వెయ్యి రోజుల పాలనే తేటతెల్లం చేస్తోంది” అంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాజీ ముఖ్యమంత్రిపై వ్యక్తిగత దూషణలకు దిగడం తగదని హితవు పలికారు. కేసీఆర్‌ను తెలంగాణ చరిత్ర నుంచి చెరిపేయగలరా?తెలంగాణ ఉద్యమానికి రథసారథిగా నిలిచి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన నాయకుడు కేసీఆర్ అని పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్రను ఎవరూ విస్మరించలేరన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సాగునీరు, ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి పథకాలను అమలు చేసి తెలంగాణను దేశవ్యాప్తంగా ప్రత్యేకంగా నిలిపారని ఆమె పేర్కొన్నారు. “వెయ్యి జన్మలెత్తినా కేసీఆర్ చేసిన పనులు చేయడం సాధ్యం కాదు. తెలంగాణ చరిత్ర నుంచి కేసీఆర్ పేరును చెరిపివేయడం ఎవరి తరమూ కాదు” అని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై పద్మాదేవేందర్‌రెడ్డి నేరుగా ప్రశ్నలు సంధించారు. పూర్తిస్థాయి రుణమాఫీ ఎక్కడ రైతుబంధు పరిస్థితి ఏమిటి?మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది?అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రాజకీయ ప్రసంగాలు, ప్రచార ఆర్భాటాలు అవసరం లేదని.. తమ జీవితాల్లో కనిపించే మార్పు కావాలని అన్నారు. పేదల ఇళ్ల కూల్చివేతే అభివృద్ధా?హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం, మూసీ ప్రాజెక్టు పేరుతో భూ సమస్యలు సృష్టించడం అభివృద్ధి కాదని పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శించారు. పేదలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరి ంచకుండా రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. “సూర్యుడిపై ఉమ్మివేస్తే.. తిరిగి ముఖంపైనే పడుతుంది”కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలు చివరకు ఆ పార్టీకే రాజకీయంగా నష్టం చేస్తాయని పద్మాదేవేందర్‌రెడ్డి హెచ్చరించారు. “సూర్యుడిపై ఉమ్మివేస్తే అది తిరిగి మన ముఖంపైనే పడుతుంది. కేసీఆర్‌పై చేస్తున్న విమర్శలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఎదురుదెబ్బగా మారతాయి” అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రిపై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రజలకు కావాల్సింది విమర్శలు కాదు.. పాలనరాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం కంటే.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందు ఉంచాలని, హామీల అమలుపై పూర్తి స్థాయి లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై విమర్శలు చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందడం కంటే.. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల హామీలను నెరవేర్చడంపైనే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.


# పాత పెన్షన్ విధానమే ఉద్యోగుల భరోసా

**- నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలి**
**- రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. గాలయ్య**




**మెదక్ జిల్లా బ్యూరో ప్రతినిధి ప్రజావాణి సెప్టెంబర్ 1**
చిన్న శంకరంపేట్: ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్ భద్రతకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పెన్షన్ వ్యతిరేక దినం సందర్భంగా గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతకు ముప్పు ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని పాత పెన్షన్ అమలు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రమేష్, ఎం. కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కులను పరిరక్షిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.
బెజ్జంకిలో కోతుల బెడదకు చెక్

# కోతులను పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలింపు



**బెజ్జంకి, సెప్టెంబర్ 1 (ప్రజావాణి)**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టారు. కోతులను పట్టుకునే సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి పలువురు కోతులను బోనుల్లో బంధించారు. పట్టుకున్న కోతులను అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ తెలిపారు. కోతుల బెడద తగ్గడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇబ్బందులు తొలగడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# వాగు ఆవరణలో చెత్త వేయొద్దు

**- గ్రామపంచాయతీ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి**

**బెజ్జంకి,సెప్టెంబర్ 1 (ప్రజావాణి)**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో పారిశుధ్యంపై గ్రామపంచాయతీ అధికారులు, పాలకవర్గం అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు గ్రామస్తులు నిబంధనలు పట్టించుకోకుండా వాగు ఆవరణలో చెత్తను వేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ఏర్పాటు చేసి ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను సేకరిస్తున్నప్పటికీ, కొందరు ప్రజలు చెత్తను వాగు పరిసరాల్లో పడేస్తున్నారని తెలిపారు. దీంతో దుర్వాసన, దోమలు, పారిశుధ్య సమస్యలు ఏర్పడే



అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగు ఆవరణలో చెత్త వేయకుండా గ్రామపంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి మరోసారి చెత్త వేస్తే గ్రామపంచాయతీ ఆదేశాల మేరకు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సద్వినియోగం చేసుకుని తడి, పొడి చెత్తను అందులోనే వేయాలని సూచిస్తున్నారు.

# రహమత్ బేగ్‌పై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం – నేడో, రేపో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

**హైదరాబాద్ :**వివాదాల్లో చిక్కుకున్న మజ్లిస్ పార్టీ బహిష్కృత నేత మీర్జా రహమత్ బేగ్ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనున్నారు. మంగళవారం లేదా బుధవారం తన రాజీనామా లెటర్?ను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సమర్పించనున్నట్లు తెలుస్తోంది. ఏఐఎంఐఎం పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించినందుకు పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ రహమత్ బేగ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సుమాచారం. తక్షణం రాజీనామా చేయడంతో పాటు పార్టీకి సంబంధించిన పలు రికార్డులు, ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ఆయన రాసిన లేఖలన్నింటినీ దారుస్సలాంలోని కేంద్ర కార్యాలయంలో ఇవ్వాలంటూ ఆదేశించారు. పార్టీ నాయకుల నుంచి ఈ సమాచారాన్ని అందుకున్న బేగ్ రాజీనామా చేస్తానంటూ వారికి స్పష్టంగా చెప్పినట్టు తెలిసింది. కార్యకర్తల ఫిర్యాదులతో పార్టీ సభ్యత్వం : మీర్జా రహమత్ బేగ్ ఎమ్మెల్సీ పదవి రాజీనామాకు సిద్ధమవడం వెనుక పలు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆగస్టు 26న కుటుంబ సభ్యులతో ఉమ్రా యాత్రకు వెళ్లిన రహమత్?ను పార్టీ నాయకులు ఆగస్టు 27న హైదరాబాద్?కు రప్పించారు. కొందరు నాయకులు శుక్రవారం బేగ్‌ను కలిసి పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామంటూ ఆయనకు పూర్తిగా చెప్పారు. రాజీనామా సమర్పించాలని పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశించారంటూ ఆయనకు వివరించారు. బహిష్కరణ, రాజీనామాల అంశాల తెరవెనుక గోల్కొండ ప్రాంతంలో నివసిస్తున్న ఒక మహిళతో బేగ్ అత్యంత



సన్నిహితంగా మెలుగుతున్నారని కొంతకాలంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎంఐఎం పార్టీ కార్యకర్తలు అధిష్ఠానానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా చేశారు. కమీషన్ల రూపంలోనూ డబ్బులు : ఈ క్రమంలోనే బేగ్? ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో బహిర్గతమైంది. మరోవైపు పార్టీ కోసం అని చెప్పి రాజేంద్రనగర్‌లో, విదేశాల్లో ఉంటున్న మజ్లిస్ అభిమానుల నుంచి డబ్బులు వసూలు చేశారని మజ్లిస్ ముఖ్య కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతోపాటు పలు కాలనీల్లో అభివృద్ధి పనులు చేయిస్తానంటూ, కాంట్రాక్టులు ఇప్పిస్తానంటూ కొందరి నుంచి ముందే కమీషన్ల రూపంలోనూ డబ్బులు తీసుకున్నారని కార్యకర్తలు కొన్ని ఆధారాలు ఇచ్చినట్టు తెలిసింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న పార్టీ నేతలు బేగ్‌పై వేటు వేయాలంటూ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కోరారు. పై అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని స్పందించిన ఓవైసీ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయించాలంటూ ఎంఐఎం నాయకులకు సూచించారు. మజ్లిస్ మాజీ ఎమ్మెల్యే పాషా ఖాద్రీ వద్ద డ్రైవర్‌గా పనిచేసిన రహమత్ బేగ్ అనంతర కాలంలో పార్టీ కార్యకర్తగా, పెద్ద నాయకుడిగా ఎదిగారు. ఎదిగే క్రమంలో ఇతర పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులతో కొంత దురుసుగా ప్రవర్తించే వారని, అనేక వివాదాల్లో తలదూర్చే వారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. పాతబస్తీ సహా నగరంలో ఎక్కడ గొడవ జరిగినా క్షణాల్లో తన అనుచరగణంతో అక్కడకు చేరుకుని హల్‌చల్ సృష్టించడం ఆయనకు అలవాటేనని సొంత పార్టీ కార్యకర్తలే చెబుతున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com